నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com






EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
బుధవారం
26-02-2025








## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కారు.. మంటలు అంటుకుని ఐదుగురు సజీవదహనం

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున కరూర్ జిల్లా కుళితలై హైవేపై బస్సు, కారు ఢీకొన్నాయి. దీంతో మంటలు చెలరేగడంతో కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు, కారు డ్రైవర్ సజీవదహనమయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. దాదాపు గంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం మృతదేహాలను కారులో నుంచి బయటకు తీశారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారని చెప్పారు. మృతులు కోయంబత్తూర్‌లోని కునియముత్తూరుకు చెందినవారిగా గుర్తించారు. ఒరతనాడులోని కీలైయూర్‌లో ఉన్న అగ్నివీరనార్ ఆలయానికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని చెప్పారు. అరంతంగి నుంచి తిరుపూర్ వెళ్తున్న ప్రభుత్వ బస్సును కారు ఢీకొట్టిందన్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. కాగా, ప్రమాదం కారణంగా కరూర్-తిరుచ్చి జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.



## ఏప్రిల్ 2వ విచారణకు హాజరుకావాలి

చిత్రదుర్గ రేణుకాస్వామి హత్యకేసులో నటుడు దర్శన్‌తోపాటు నిందితులు అందరూ కోర్టు ముందు హాజరయ్యారు. మంగళవారం విచారణకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉండడంతో అందరూ వచ్చారు. నిబంధనల బెయిల్‌పై విడుదలైన వారు కోర్టు విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలనే షరతులు ఉన్నాయి.ఈమేరకు బెంగళూరులోని 57వ సెషన్స్ కోర్టుకు వచ్చినవారి హాజరును సిబ్బంది సేకరించారు. ఏ1 నటి పవిత్రాగౌడ, ఏ2 దర్శన్‌లు ఎదురెదురుగా కోర్టులో తారసపడినా దర్శన్ పలకరించలేదు. విచారణ అనంతరం దర్శన్ నేరుగా రాజరాజేశ్వరినగర్‌లోని ఇంటికి వెనుతిరిగారు. విచారణలు ఏప్రిల్ 2వ తేదీకి వాయిదాపడ్డాయి.




## మజాకా రివ్యూ

ఈ వారం థియేటర్స్ లోకి శివరాత్రి కానుకగా విడుదలకి వచ్చిన చిత్రాల్లో "మజాకా" కూడా ఒకటి. దర్శకుడు త్రినాథరావు నక్కిన, పీపుల్ స్టార్ సందీప్ కిషన్ కలయికలో వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందో రివ్యూలో చూద్దాం రండి. వైజాగ్ కి చెందిన కృష్ణ(సందీప్ కిషన్) అలాగే తన నాన్న వెంకట రమణ(రావు రమేష్)లు సింపుల్ లైఫ్ ని లీడ్ చేస్తారు కానీ ఈ క్రమంలో కృష్ణకి పెళ్లి చెయ్యాలి అంటే వారి ఇంట్లో కనీసం ఒక్క ఆడ మనిషి కూడా లేదని ఆ సంబంధాలు అన్నీ వచ్చినట్టే వచ్చి ఆగిపోతాయి. దీనితో వెంకట రమణ ఇందుకు పరిష్కారంగా తాను పెళ్లి చేసుకొని అపుడు తన కొడుక్కి పెళ్లి చెయ్యాలి అనుకుంటాడు. ఈ క్రమంలో కృష్ణకి మీరా(రీతూ వర్మ) వెంకట రమణకి యశోద(అన్షు సాగర్)లు పరిచయం అవుతారు. మరి వీరి పరిచయం తర్వాత వీరి లైఫ్ లు ఎలా టర్న్ అయ్యాయి. వీరి పెళ్లిళ్లు జరగాలి అంటే మీరా, యశోద లని ఎందుకు కలపాల్సి వస్తుంది. ఈ క్రమంలో బిజినెస్ మెన్ భార్గవ్ వర్మ(మురళీ శర్మ) కృష్ణ, వెంకట రమణలకి పెట్టిన కండిషన్ ఏంటి అనేవి తెలియాలి అంటే ఈ చిత్రాన్ని చూడాలి. దర్శకుడు త్రినాథరావు నక్కిన అన్ని సినిమాల్లో కథ ఎలా ఉన్నా కూడా తన కథనం మంచి హిలేరియస్ గా సాగుతుంది. అదే తనకి పట్టు కాగా ఇదే మూమెంట్ మజాకా లో కూడా చాలా మేరకు ప్లస్ అని చెప్పవచ్చు. ఫస్టాఫ్ లో పలు కామెడీ సీన్స్ అయితే ఓ రేంజ్ లో వర్కౌట్ అవుతాయి. మెయిన్ గా సందీప్ కిషన్, రావు రమేష్ ల నడుమ కొన్ని సీన్స్ ఆడియెన్స్, ఫ్యామిలీ ఆడియెన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు. వీరిద్దరిపై కూడా ఇంట్రెస్టింగ్ ఎంట్రీ కామెడీ సీన్ నుంచే మంచి ఫన్ నరేషన్ కొనసాగుతుంది. ఇలా ఫస్టాఫ్ అయ్యేవరకు కొన్ని ఎపిసోడ్స్ మంచి హిలేరియస్ గా వర్కౌట్ అవుతాయి. అలాగే కొన్ని ట్విస్ట్ లు ఎమోషన్స్ బాగున్నాయి. ఇక మెయిన్ లీడ్ నాలుగు నటీనటులు సినిమాలో మరో మేజర్ పలు అని చెప్పవచ్చు. సందీప్ కిషన్ తన మార్క్ లుక్స్ అండ్ కామెడీ టైమింగ్ తో ఆకట్టుకుంటే రావు రమేష్ మాత్రం ఇంకా హైలైట్ అని చెప్పవచ్చు. తండ్రి ఏజ్ లో తన కొడుక్కి పెళ్లి చేసేందుకు తాను లవర్ బాయ్ లా మారడం ఆ డ్రెస్సింగ్ అలాగే ఇంకా అన్షు సాగర్ తో పలు సీన్స్ లో వారి కెమిస్ట్రీ ఇంప్రెస్ చేస్తుంది. ఇక హీరోయిన్ రీతూ వర్మ డీసెంట్ లుక్స్ లో సందీప్ కిషన్ తో మంచి కెమిస్ట్రీ కనబరిచింది. అలాగే వీరి నడుమ ఓ ఫోక్ సాంగ్ కూడా బాగుంది. అలాగే చాలా కాలం తర్వాత కనిపించిన అన్షు సాగర్ డీసెంట్ లుక్స్ లో కనిపించారు, రావు రమేష్ తో కొన్ని ఫన్ సీన్స్ తనపై బాగున్నాయి. ఇక వీరితో పాటుగా మురళీ శర్మ రోల్ సినిమాలో బాగుంది. దానిని అంతే పర్ఫెక్ట్ గా తాను కూడా ఎండ్ చేశారు. ఇంకా వీరితో పాటుగా హైపర్ ఆది, శ్రీనివాస్ రెడ్డిలు మంచి కామెడీ టైమింగ్ తో నవ్విస్తారు. ఇంకా సినిమాలో కొన్ని కామెడీ ఎపిసోడ్స్ మాత్రం నవ్విస్తాయి.

ఈ సినిమాలో బలమైన కథ లేకపోయినప్పటికీ ఓకే అనిపించే ఫస్టాఫ్ తర్వాత సెకండాఫ్ లో మరింత ఫన్ ఉంటుంది అనే ప్రామిస్ ని మేకర్స్ చేసే రేంజ్ లో ఇంటర్వెల్ ఇస్తారు. కానీ ఆ రేంజ్ ఎంటర్టైన్మెంట్ ని సెకండాఫ్ లో ఆశించిన ఆడియెన్స్ కి మజాకా అంత ఎంటర్టైన్మెంట్ ఇవ్వలేకపోయింది అని చెప్పక తప్పదు.

సెకండాఫ్ కథనం చాలా వరకు బోర్ గా సాగుతుంది. ఇంకా చాలా సీన్స్ అసలు వర్కౌట్ కాలేదు. కొన్ని కామెడీ సీన్స్ కూడా చాలా ఫోర్స్డ్ గా కనిపిస్తాయి నవ్వు తెప్పించవు. ఇక వీటితో పాటుగా రావు రమేష్, అన్షు సాగర్ నడుమ కొన్ని సీన్స్ మరీ ఓవర్ గా చూసే ఆడియెన్స్ కి ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. అలాగే చాలా సీన్స్ ఆల్రెడీ ఎక్కడో చూసామే అన్న రేంజ్ లో కూడా అనిపించవు.

ఇలా సెకండాఫ్ అంతా ఒక రకమైన మిక్స్డ్ మిక్చర్ పొట్లంలా అనిపిస్తుంది. దీనితో ఒక ప్రామిసింగ్ ఫస్టాఫ్ తర్వాత సెకండాఫ్ అంత ఎంటర్టైనింగ్ గా అనిపించదు. అలాగే అన్షు సాగర్ రోల్ అసహజంగా కనిపిస్తుంది. తెలుగులో చాలా డైలాగ్స్ ఆమెపై నాచురల్ గా అనిపించవు. వినిపిస్తున్న డైలాగ్స్ కి పలుకుతున్న మాటకి పొంతన ఉండదు.

ఈ సినిమాలో నిర్మాణ విలువలు మాత్రం బాగున్నాయి. మేకర్స్ సినిమా అవసరానికి మేర మంచి ఖర్చు చేశారు. టెక్నికల్ టీంలో లియోన్ జేమ్స్ మ్యూజిక్ పర్వాలేదు. కొన్ని పాటలు ఓకే కానీ బ్యాక్గ్రౌండ్ స్కోర్ మాత్రం కొన్ని సీన్స్ లో బాగోలేదు. నిజర్ షఫీ సినిమాటోగ్రఫీ బాగుంది. చోటా కే ప్రసాద్ సెకండాఫ్ లో బెటర్ గా ఎడిట్ చేయాల్సింది. కొన్ని బోర్ సన్నివేశాలు తగ్గించాల్సింది. ప్రసన్న కుమార్ బెజవాడ ఫన్ డైలాగ్స్ బాగున్నాయి. స్క్రీన్ ప్లే పర్వాలేదు. ఇక దర్శకుడు త్రినాథరావు నక్కిన విషయానికి వస్తే.. టాలీవుడ్ లో తనకి మంచి మార్క్ ఉంది కానీ ఈ సినిమాలో మాత్రం తన ఫుల్ ఫ్లెడ్జ్ ఎంటర్టైనింగ్ నరేషన్ మాత్రం మిస్ అయ్యింది అని చెప్పక తప్పదు. దాదాపు ట్రై చేశారు కానీ సెకండాఫ్ కూడా ఇంకా బెటర్ గా ఉండుంటే డెఫినెట్ గా మజాకా మరింత వర్కౌట్ అయ్యి ఉండేది. అయితే తాను మాత్రం నటీనటులలో ఒక్క రావు రమేష్ తప్ప మిగతా లీడ్ నుంచి ఇంకా బెటర్ పెర్ఫామెన్స్ లని రాబట్టాల్సింది. మెయిన్ గా అన్షు సాగర్ తెలుగు డబ్బింగ్ అయితే అసలు పెదాల మూమెంట్ లో కలవడమే లేదు. తనపై చాలా సీన్స్ అసహజంగా తెరకెక్కించారు. ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ "మజాకా"లో లీడ్ నలుగురు నటీనటుల నడుమ పలు కామెడీ సీన్స్ ఆడియెన్స్ కి అక్కడక్కడా నవ్వు తెప్పిస్తాయి. అయితే పెద్దగా కథ లేకపోయినప్పటికీ ఒక ప్రామిసింగ్ ఫస్టాఫ్ తర్వాత ఇదే తరహాలో సెకండాఫ్ కూడా కొనసాగి ఉంటే బాగుండేది. అదే మూమెంటం కొనసాగి ఉంటే మజాకా డెఫినెట్ గా మరింత ఎంటర్టైనింగ్ గా అనిపించేది. మరి ఇది పక్కన పెడితే ఒక ఎంటర్టైనర్ ని చూడాలి అనుకునేవారికి మజాకా డీసెంట్ ట్రీట్ నే ఇస్తుంది.

## రెట్టింపు వినోదం ఖాయం

'మ్యాడ్' చిత్రం యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఆద్యంతం చక్కటి వినోదంతో ఆకట్టుకుంది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్' రానుంది. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు నటించిన ఈ చిత్రానికి కల్యాణ్ శంకర్ దర్శకుడు. మార్చి 29న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది. మంగళవారం టీజర్‌ను విడుదల చేశారు. నలుగురు మిత్రబృందం చేసే అల్లరి, హంగామాతో టీజర్ ఆసాంతం వినోదభరితంగా సాగింది. పంచ్‌డైలాగ్‌లు కడుపుబ్బా నవ్వించాయి. తొలిభాగంతో పోల్చితే సీక్వెల్ రెట్టింపు వినోదంతో ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని, ఇప్పటికే విడుదలైన 'లడ్డుగానీ పెళ్లి' 'స్వాతి రెడ్డి..' అనే పాటలు బాగా పాపులర్ అయ్యాయని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాతలు: హారిక సూర్యదేవర, సాయిసౌజన్య, సమర్పణ: సూర్యదేవర నాగవంశీ, దర్శకత్వం: కల్యాణ్‌శంకర్.



## "మార్కో" దర్శకునితో కరణ్ జోహార్ భారీ ప్రాజెక్ట్!

రీసెంట్ గా మళయాల సినిమా దగ్గర భారీ హిట్ అయ్యిన మోస్ట్ వైలెంట్ చిత్రం "మార్కో" కోసం అందరికీ తెలిసిందే. నటుడు ఉన్ని ముకుందన్ హీరోగా దర్శకుడు హనీఫ్ అదేని తెరకెక్కించిన ఈ సినిమా ఒక్క మళయాళం లోనే కాకుండా తెలుగు సహా హిందీలో కూడా సాలిడ్ వసూళ్లు అందుకొని అదరగొట్టింది. అయితే ఈ చిత్రం తర్వాత దర్శకుడు హిందీ సినిమాకి వెళ్లనున్నట్టుగా టాక్ వచ్చింది. ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ తో భారీ ప్రాజెక్ట్ ని చేస్తున్నట్టుగా టాక్ రాగ ఇపుడు దీనిపై మరిన్ని డీటెయిల్స్ తెలుస్తున్నాయి. మార్కో సినిమాని వైలెంట్ యాక్షన్ డ్రామాగా ప్లాన్ చేస్తే ఈసారి హిందీలో సాలిడ్ యాక్షన్ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ గా మాత్రం చేయనున్నారట. అలాగే ఈ చిత్రాన్ని హిందీలోనే తెరకెక్కించి పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేయనున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది. మరి మొత్తానికి ఈ యువ దర్శకుడు బాలీవుడ్ లో గట్టి డెబ్యూ ఇచ్చేలా ఉన్నాడని చెప్పవచ్చు.

## విజయ్ పార్టీకి వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్

విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం ఆవిర్భావ దినోత్సవాన్ని మహాబలిపురంలో నిర్వహిస్తున్నారు. ఈ సభ నుంచి వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు విజయ్ సమర శంఖం పూరించనున్నారు. ఆయనతో పాటు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా వేదికను పంచుకుంటున్నారు. అంతేకాదు, ఎన్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని కూడా ఆహ్వానించారు. పార్టీ ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించే వేడుకలో లక్షలాది మంది కార్యకర్తలు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఈ వేడుకల్లో పార్టీ సర్వసభ్య మండలి, కార్యాచరణ మండలి సమావేశాల తేదీలను కూడా విజయ్ ప్రకటించనున్నారు.ఇటీవలే విజయ్‌తో భేటీ అయిన ప్రశాంత్ కిషోర్ అనేక విషయాలపై చర్చించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ పనిచేయడానికి అంగీకరించారు. ఆ పార్టీ ప్రత్యేక సలహాదారుడుగా వ్యవహరిస్తానని, తన మద్దతు, మార్గదర్శకత్వం అందిస్తానని విజయ్‌కి పీకే హామీ ఇచ్చారు.టీవీకే అధినేత 'GetOut'



హ్యాష్‌ట్యాగ్‌తో క్యాంపెయిన్ ప్రారంభించారు. ఇటీవల అధికార డీఎంకే #GetOutModi, బీజేపీ #GetOutStalin ట్రెండ్ అయిన విషయం తెలిసిందే. అయితే, విజయ్ మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పేరు ఎత్తకుండానే GetOut క్యాంపెయిన్ చేపట్టం గమనార్హం. రహస్య కూటమి తమిళనాడు ప్రయోజనాలను విస్మరిస్తోందని ఆరోపిస్తూ టీవీకే ఫ్లెక్సీలను వేయించారు. విజయ్ రాజకీయ ప్రవేశాన్ని సినిమా రంగం నుంచి వచ్చి ముఖ్యమంత్రులైన ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్), జయలలిత వంటి దిగ్గజాలతో పోల్చుతున్నారు. కానీ, శివాజీ గణేశన్, విజయ్‌కాంత్, కమల్ హాసన్ వంటి నటులు రాజకీయాల్లోకి వచ్చినా ప్రభావితం చేయలేకపోయారు. తమిళ సూపర్‌స్టార్ రజినీ కాంత్ సైతం ఈ విషయంలో వెనుకడుగు వేశారు. అయినప్పటికీ, తానే ప్రత్యామ్నాయం అని విజయ్ నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పాలన, శాంతిభద్రతలు, కుటుంబ రాజకీయాలపై తరుచూ విమర్శలు చేస్తున్నారు. అలాగే, కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూడా ఆయన విమర్శలు గుప్పిస్తున్నారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' బిల్లుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, జయలలిత మరణం తర్వాత నాయకత్వ లేమితో సతమతమవుతోన్న అన్నాడీఎంకేతో పొత్తుపెట్టుకుంటారనే ప్రచారం కూడా సాగుతోంది. ఇదే జరిగితే అధికార డీఎంకేకు వచ్చే ఎన్నికల్లో గట్టిపోటీ తప్పదు. ఇక, గత ఎన్నికల్లో డీఎంకే వ్యూహకర్తగా పనిచేసిన ప్రశాంత్ కిషోర్.. ఈసారి విజయ్ కోసం వ్యూహాలు రచించనున్నారు. మరి ఆయన వ్యూహాలు ఏ మేరకు విజయ్‌ను విజయ్ తీరాలకు తీసుకెళ్తాయనేది 2026 వరకూ వేచిచూడాల్సిందే.

## మహాశివరాత్రి వేళ విషాద ఘటనలు




శివరాత్రి వేళ పలు చోట్ల విషాదం నెలకొంది. వేర్వేరు ఘటనల్లో స్నానాలకు వెళ్లిన సమయంలో గల్లంతై ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. తూర్పుగోదావరి జిల్లా తాడిపూడిలో ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. ఇసుక ర్యాంపులో గోదావరి నదీ స్నానానికి దిగడంతో ప్రమాదం జరిగింది. ఉదయం నుంచి ఐదుగురు యువకుల కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టగా.. ఎట్టకేలకు ఐదుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులు తిరుమల శెట్టి పవన్, పడాల దుర్గాప్రసాద్, అనిసెట్టి పవన్, గర్రె ఆకాష్, పడాల సాయిగా గుర్తించారు. తాడిపూడి గ్రామానికి చెందిన మొత్తం 11 మంది యువకులు నదీ స్నానానికి వెళ్లారు. వీరంతా ఇసుకతిన్నెల మీద నడుచుకుంటూ వెళ్లి గోదావరిలో స్నానానికి దిగారు. అయితే అక్కడ పెద్ద గొయ్యి ఉండటంతో వారంతా అందులో చిక్కుకున్నారు. అయితే 11 మందిలో ఆరుగురు బయటపడగా.. ఐదుగురు మాత్రం గల్లంతయ్యారు. బయటపడిన యువకుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు వారి మృతదేహాలను వెలికితీశారు. చనిపోయిన వారంతా పదిహేడు, పద్దెనిమిది సంవత్సరాల యువకులే. ఐదుగురు యువకులు ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో అక్కడ విషాదఛాయలు నెలకొన్నాయి. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ నర్సింహ కిషోర్, జిల్లా కలెక్టర్ ప్రశాంతి, కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వర్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత పరిశీలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, పరిహారం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు కలెక్టర్ తెలిపారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4 PM



# అది నా ఫస్ట్ లవ్

కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. 'సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది' అని ప్రకటించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్' పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళ్తుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ రక్త్ బ్రహ్మాండ్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.



# కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. మహా శివరాత్రి సందర్భంగా మహా కుంభమేళాలో ఆరోది, చివరిదైన అమృత స్నానం ఆచరించేందుకు కోట్లాది మంది భక్తులు త్రివేణి సంఘమానికి తరలివస్తున్నారు. దీంతో గంగానదీ తీరం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్ చేరుకున్న భక్తులు బుధవారం తెల్లవారుజాము నుంచే పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. పవిత్ర స్నానాలు చేయడానికి వచ్చిన భక్తులపై హెలికాప్టర్ల ద్వారా పూల వర్షం కురిపించారు. ఆరువారాలుగా జరుగుతున్న మహా కుంభమేళా మరికొన్ని గంటల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో పుణ్య స్నానాలకు పెద్ద సంఖ్యలు భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. ఈ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రయాగ్‌రాజ్‌ను నో వెహికిల్ జోన్‌గా ప్రకటించింది. కుభమేళాలో పుష్య పూర్ణిమ (జనవరి 13), మకర సంక్రాంతి (జనవరి 14), మౌని అమావాస్య (జనవరి 29), వసంత పంచమి (ఫిబ్రవరి 3), మాఘ పూర్ణిమ (ఫిబ్రవరి 12), మహాశివరాత్రి (ఫిబ్రవరి 26) ప్రత్యేక తేదీలుగా ప్రకటించారు. ఆయ రోజుల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుణ్య స్నానాలు ఆచరించారు. కాగా, మంగళవారం 1.33 కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో స్నానాలు చేయగా, ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు పాల్గొన్నారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది.

## నో వెహికిల్ జోన్

భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికిల్ జోన్'గా ప్రకటించింది. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి ఉత్తర్వులు అమల్లోకి తీసుకొస్తున్నట్టు తెలిపింది. ఎంట్రీ పాయింట్ సమీపంలోని స్నాన వాటికల వద్దే భక్తులు పుణ్య స్నానాలు చేయాలని, తాజా గైడ్‌లైన్స్ పాటించాలని అధికారులు కోరారు. భక్తులు వచ్చే మార్గాలకు అనుగుణంగా వారికి సమీపంలో ఉండే ఘాట్లని సూచిస్తున్నారు. పుణ్యస్నానాలు పూర్తైన వెంటనే భక్తులు ఘాట్లను ఖాళీ చేయాలని కోరుతున్న అధికారులు రద్దీ నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



### రాజన్న ఆలయంలో భక్తుల ఇక్కట్లు.. మహాశివరాత్రి

## జాతర ఏర్పాట్లలో అధికారుల విఫలం

మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. రాజన్నకు కోడెలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకోవడానికి బుధవారం వేకువజామునే పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయితే అధికారుల నిర్లక్ష్యంతో భక్తులకు తిప్పలు తప్పలేదు. రద్దీకి అనుగునంగా సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు. ప్రదర్శనం కల్పిస్తామని అధికారులు చెప్పడంతో గంటల తరబడి భక్తులు లైన్లలో నిలబడాల్సి వచ్చింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అర్ధరాత్రి స్థానికులు, మీడియాకు, ప్రజాప్రతినిధులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్శనంలోనూ ఇబ్బందులు పడక తప్పలేదు. ప్రధాన ఆలయంలో గంటల క్యూలో నిలబడి భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటలపాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు.









# శివనామ స్మరణతో మారుమోగుతున్న ఆలయాలు

మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. బుధవారం వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ముక్కంటికి జలాభిషేకం చేసి పత్రి సమర్పిస్తున్నారు. ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగిస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. లింగమయ్య దర్శనం కోసం క్యూలైన్లలో బారులుతీరారు. ఓం నమఃశివాయ్య పంచాక్షరీ మంత్రంతో ఆలయాలు మారుమోగుతున్నాయి.వేమువాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొన్నది. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో అర్ధనారీశ్వరుడి దర్శనానికి ఆరు గంటల సమయం పడుతున్నది. ఆలయ అర్చకులు వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# MAHA SHIVARATRI SPECIAL MOVIE POSTERS

